చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గురువారం
హైదరాబాద్
10.04.2025

సంపుటి : 15 సంచిక: 211
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV



## గుజరాత్ జైత్రయాత్ర.. రాజస్తాన్‌పై గెలుపు

ఐపీఎల్ గుజరాత్ టీమ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. గత రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరుమీదున్న రాజస్తాన్ ఈ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. భారీ స్కోరు ఛేదనలో తడబడింది. 58 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గుజరాత్‌లోని నరేంద్ర మోదీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (Sai Sudarshan) 82 పరుగులు చేశాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 2 పరుగులకే అవుటైనా మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (53 బంతుల్లో 3 సిక్స్‌లు, 8 ఫోర్లతో 82) మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. సిక్స్‌లు, ఫోర్లతో హోరెత్తించాడు.

# సమస్యలు తీర్చాలంటే దేశాన్ని ఎక్స్ రే తీయాలి

- ఆదివాసీల సమస్యలను పరిష్కరించేందుకుకేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు
- బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సీఎం పంపిన బిల్లుపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు
- కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది
- ఏఐసీసీ సమవేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కామెంట్స్



**చట్టం, అహ్మదాబాద్:** దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరిల్ వద్ద నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు.'చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారన్నారు. 'ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ అక్రమాల ద్వారా గెలిచింది. ఆర్ఎస్ఎస్, బీజేపీ రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం. దళితుడైన రాజస్థాన్ పీసీసీ నేతను ఆలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**ఈవీఎంలతో ఎన్నికల్లో మోసాలు: ఖర్గే**

దేశంలో గుత్తాధిపత్యం కారణంగా సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. (ఏఐసీసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే హాట్ కామెంట్స్ చేశారు. 'ఎన్నికల సంస్థలతో సహా అన్నింటిలోనూ కేంద్రం జోక్యం చేసుకుంటోంది. అన్నిచోట్లా తన ఆధిపత్యాన్ని నెలకొల్పుతోంది. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కారణంగా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను వదిలి బ్యాలెట్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా ఈవీఎంలు అందుబాటులో లేవు. 140 కోట్ల మంది ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. త్వరలోనే ఈ దేశ యువత మేలుకొని బ్యాలెట్లకు మద్దతుగా ఈవీఎంలకు వ్యతిరేకంగా తమ గొంతు వినిపిస్తారు' అని ఖర్గే పేర్కొన్నారు.



## క్రికెట్ లో ఇగోలకు పోవద్దు

- నేను ఫామ్ లో ఉంటేనే లీడ్ తీసుకుంటా
- ఎవరి ఆటతీరునూ ప్రభావితం చేయను
- స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**చట్టం, స్పోర్ట్స్:** ఐపీఎల్2025 సీజన్‌ను విరాట్‌కోహ్లీ సూపర్ గా స్టార్ట్ చేశాడు. 4 మ్యాచుల్లో 2 హాఫ్ సెంచరీలు కొట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు కోహ్లీ మీడియాతో మాట్లాడాడు. టీమ్ లో తనకు ఇచ్చిన పాత్రను ఎల్లప్పుడూ నిర్వర్తించడానికి ప్రయత్నిస్తానన్నాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయాస్ అయ్యర్ బాగా ఆడాడు. నేను ఫామ్‌లో ఉంటే లీడ్ తీసుకునేందుకు ముందుకు వస్తాను. ఎవరి ఆటతీరునూ ప్రభావితం చేయాలనుకోను. ఇక్కడ ఇగోలకు తావు లేదు. పరిస్థితికి అనుగుణంగా ఆడటానికి నేను ప్రయత్నిస్తా' అని విరాట్ కోహ్లీ అన్నాడు. ఐపీఎల్‌లో తన తొలినాళ్లనాటి సంగతులను కోహ్లీ నెమరువేసుకున్నాడు. 'నేను మొదటిసారి ఐపీఎల్‌లో ఆడినప్పుడు ఆశ్చర్యానికి గురయ్యా. అంతకు ముందు జహీర్ ఖాన్ , యువరాజ్ సింగ్‌ను తప్ప ఇంకెవరినీ కలవలేదు. కానీ ఐపీఎల్‌లో అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రవిడ్ లాంటి దిగ్గజాలతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం అద్భుతంగా అనిపించింది. అదే సమయంలో నేను కాస్త ఒత్తిడికీ గురయ్యాను. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌లో టాప్‌ఆర్డర్‌లో ఆడటానికి నాకు మొదటి మూడు సంవత్సరాలు అవకాశాలు రాలేదు. నేను ఎక్కువగా లోయర్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేవాణ్ని. మొదటి సీజన్‌లో నేను చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. కానీ 2009 సీజన్‌లో కాస్త మెరుగయ్యాను. 2010 నుంచి నా ప్రదర్శనలో స్థిరత్వం వచ్చింది. 2011 సీజన్ నుంచి టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తున్నాను. అప్పటి నుంచే ఐపీఎల్‌లో నా నిజమైన ప్రయాణం ప్రారంభమైంది' అని కింగ్ కోహ్లీ గతాన్ని గుర్తు చేసుకున్నాడు.

# రాష్ట్రంలో బీజేపీని అడుగుపెట్టనివ్వం

- గాంధీ వారసులకు, గాడ్సే వారసులకు మధ్య పోరాటం
- తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే నా లక్ష్యం
- రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదే
- మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తున్నది
- ప్రజా సమస్యలపై రాహుల్ గాంధీకి పూర్తి అవగాహన ఉన్నది
- తెలంగాణలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తం
- రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాల్లో సంతోషం నింపాం
- అహ్మదాబాద్ లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి



**చట్టం అహ్మదాబాద్:** గాంధీ వారసులకు, గాడ్సే వారసుల మధ్య రాజకీయ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీజేపీపై తీవ్రస్థాయిలో ఆయన విమర్శలు చేశారు. గాడ్సే వారసులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదేనని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే తమ లక్ష్యమన్నారు. మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతామన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?**

దేశంలో ఉద్యోగాలు లేక యువత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని అడిగారు. గాడ్సే వారసులతో లడాయికి గాంధేయవాదులు సిద్ధంగా ఉన్నారన్నారు. కేవలం మోదీ, అమిత్ షాకు తప్ప సామాన్యులకు ఉద్యోగాలు రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ నాయకులతో ఈ దేశానికి ఎంతో ప్రమాదకరమని విమర్శించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నేతలు ఇక ఎక్కువకాలం ప్రజలను మోసం చేయలేరన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాలో రైతు రుణమాఫీ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని, లక్షలాది మది రైతులు, వారి కుటుంబాల్లో సంతోషం నింపామని చెప్పారు. తెలంగాణలో కులగణన చేశామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పెంపును అనుమతించాని జంతర్ మంతర్‌లో ధర్నా చేశామన్నారు.

**పటేల్ స్ఫూర్తితో తిరిగి వెళ్తా..**

తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోనని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన గడ్డపై సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయని, ఇక్కడి సమావేశాల స్ఫూర్తితో తిరిగి తెలంగాణకు వెళ్లి బీజేపీని ఖతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. అక్కడి ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామన్నారు. బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, రానున్న రోజుల్లో మోదీ ప్రజలను మాయ చేయలేరన్నారు. ప్రజా సమస్యలపై రాహుల్‌గాంధీకి పూర్తి అవగాహన ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ యువత ఏకం కావాల్సిన టైమొచ్చిందన్నారు.

## ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు

- సిటీ పోలీసులకు సమాచారం ఇచ్చిన పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- అమెరికాలో రిజెక్ట్ అయిన గ్రీన్ కార్డ్?
- ప్రభాకర్ రావును సిటీకి తీసుకొచ్చేందుకు రంగం సిద్ధం చేసిన పోలీసులు
- అమెరికా కాన్సులేట్, కేంద్రం సహకారంతో ముమ్మర ప్రయత్నాలు



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ రద్దు అయ్యింది. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులకు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సమాచారం అందించింది. ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీస్ జారీతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో స్థిరపడేందుకు గ్రీన్‌కార్డు కోసం ప్రభాకర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. గతంలోనే పాస్‌పోర్ట్‌ను జప్తు చేస్తున్నట్లు ప్రకటించడంతో గ్రీన్‌కార్డ్ లభించలేదని తెలిసింది. మరోవైపు అమెరికా కాన్సులేట్, కేంద్రం సహకారంతో ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పోలీసులు సుదీర్ఘంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో శ్రవణ్‌రావును కీలక సూత్రధారిగా భావించిన పోలీసులు.. ఇప్పటికే మూడు సార్లు ఆయనను విచారించారు. అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయనను హైదరాబాద్‌కు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇక్కడకు రాలేదు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు పాస్‌ట్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా.. హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. హైదరాబాద్ నుంచి అమెరికాకు వెళ్లిన ప్రభాకర్ రావు.. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయినప్పటి నుంచి అక్కడే తలదాచుకున్నారు. గతంలో చాలా సార్లు నోటీసులు ఇప్పించినప్పటికీ ప్రభాకర్ రావు ఇండియాకు రాలేదు.. విచారణకు సహకరించలేదు. దీంతో తెలంగాణ సీఐడీ నుంచి సీబీఐకి లేఖ రాసి.. సీఐబీ ద్వారా ఇంటర్‌పోల్‌కు సమాచారం అందించిన తర్వాత ప్రభాకర్ రావుకు రెడ్‌కార్నర్ నోటీసును జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ తర్వాత ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును జప్తు చేస్తున్నట్లు ఇప్పటికే పాస్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియ ప్రకటించింది. దీంతో పాస్‌పార్‌ట్‌ను ప్రభాకర్ రావు సమర్పించాల్సి ఉంటుంది. కానీ హాండోవర్ చేయకుండా పాస్‌పోర్టును తన వద్దే పెట్టుకోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టును రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు అక్కడున్న అమెరికా కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టారు.

**ఆయనను విచారిస్తే..**

ఈ కేసులో ప్రభాకర్ రావును విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన పాస్‌పోర్టు రద్దు అయ్యింది.

## రాష్ట్రంలో మళ్లీ వానలు

- క్యుములోనింబస్ మేఘాల ఎఫెక్ట్
- నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే చాన్స్
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**చట్టం**, హైదరాబాద్: క్యుములోనింబస్ మేఘాల ఎఫెక్ట్‌తో నేడు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే సూచనలున్నాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయని వెల్లడించింది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటనలో పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. గురువారం రాష్ట్రంలోని సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## మ్యాగ్జిమం ట్యాక్స్.. మినిమమ్ రిలీఫ్

- ఇదే కేంద్ర ప్రభుత్వ విధానం
- పెట్రోల్, గ్యాస్ ధరలను పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- నిధుల కొరతతో తెలంగాణ రాష్ట్రం అల్లాడుతున్నది
- అక్రమ సెస్ లతో వచ్చిన ఆదాయంతోకేంద్రం పెత్తనం చెలాయిస్తోంది
- భూటాన్, శ్రీలంక, పాకిస్థాన్ కంటే మనదేశంలోనే పెట్రోల్ రేట్లు ఎక్కువ
- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రికి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్



**చట్టం హైదరాబాద్:** పెట్రో, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయన్నారు. భూటాన్, శ్రీలంక, పాకిస్థాన్ కంటే భారత్‌లోనే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీకి బుధవారం కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. 'అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రో ధరలు కేంద్రం తగ్గించదు. కేంద్రం విధిస్తోన్న పెట్రో సెస్ కారణంగా రాష్ట్రాలకు తీవ్ర ఆర్థిక అన్యాయం జరుగుతోంది. మినిమం గవర్నమెంట్.. మ్యాగ్జిమం గవర్నెన్స్ అన్న కేంద్రం నినాదం మారింది. మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్‌గా కేంద్ర విధానం తయారైంది' అని కేటీఆర్ విమర్శించారు.

**పన్నుల్లో వాటాను రాష్ట్రాలకు ఇవ్వట్లేదు..**

పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. 'సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోంది. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కేంద్రం నిలబెట్టుకోవాల్సిన సమయం వచ్చింది. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మానేసి.. అసలైన పని చేయాలి'అని కేటీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు.

**ఢిల్లీ పార్టీలను నమ్మితే గుండుసున్నా..**

జీఎస్టీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. 'తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది.

## టెర్రరిజాన్ని పాకిస్థాన్ పెంచి పోషించింది

- అందుకే ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటోంది
- కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్



**చట్టం ఢిల్లీ:** పాకిస్థాన్‌పై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మండిపడ్డారు. భారత్ లో టెర్రర్ యాక్టివిటీస్ కు పాల్పడుతున్నామని ఆ దేశంలోని పలువురు ప్రజలు బహిరంగంగా.. గర్వంగా చెబుతున్నారన్నారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో భాగంగా జై శంకర్ మాట్లాడారు. 'ఇదంతా నేను చెప్పాల్సిన పనిలేదు. కళ్లకు కనిపిస్తోంది. వారే చెప్తున్నారు. భారతదేశంలో టెర్రర్ యాక్టివిటీస్ కు పాల్పడుతున్నామని బహిరంగంగా ప్రకటించే వ్యక్తులు పాకిస్థాన్‌లో ఉన్నారు. ఇవి ఊహాగానాలు కాదు.. వారు గర్వంగా చెప్తోన్న విషయమిది. మీరొక టెర్రరిజం ఇండస్ట్రీని ప్రారంభిస్తే.. అదే మిమ్మల్ని దెబ్బతీస్తుందని ఎంతోమంది చెప్పారు. ఇప్పుడు మనం చూస్తున్నది అదే. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల నేడు పాక్ మూల్యం చెల్లించుకుంటోంది. నేను మీతో ఉదయం మంచిగా ఉండి.. రాత్రికి మీ ఇంటిపై వచ్చి దాడి చేస్తే మీకు ఓకేనా? అలాంటివారితో కలిసి ఉంటారా?' అని జై శంకర్ ప్రశ్నించారు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి అయిన తహవూర్ రాణా అప్పగింతపై ఆయన స్పందించారు. 'ఈ అంశంలో కొత్తగా చెప్పడానికి ఏమీలేదు. అమెరికా కోర్టుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం' అని తెలిపారు. బలూచిస్థాన్‌లోని అస్థిరతపై మాట్లాడేందుకు నిరాకరించారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. అతడిని తిరిగి అప్పగించేందుకు భారత్ కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసింది. అప్పగింతను సవాల్ చేసిన రాణా.. న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నా ప్రయోజనం లేకపోయింది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# సమస్యలను పరిశీలిస్తున్నాం త్వరలో పరిష్కరిస్తాం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** 8వ డివిజన్ లలిత నగర్, సాయిరాం నగర్, సాయి నగర్ కాలనీలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం 10 ఏళ్ల నిర్లక్ష్యం కారణంగా ఇందూర్ నగరం సమస్యల వలయంగా మారిందన్నారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరలో పరిష్కరించేల అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. ఎనిమిదో డివిజన్ లో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ సమస్య కీలకంగా ఉందని వర్షాకాలంలో స్టామ్ వాటర్, డ్రైనేజీ కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండ తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం రాకముందే బీటీ రోడ్స్, సీసీ రోడ్స్, లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, డ్రైనేజీ కాలువల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కమిషనర్ కి సూచించారు. నగరంలో ఇప్పటికే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో అమృత్ 2 కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఎలక్ట్రిక్ స్తంబాలు, వీధి ద్విపాల కోరత ఉన్నందున అవసరం ఉన్న చోట వీలైనంత త్వరగా వాటిని ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ వాసులకు ఆహ్లాదకరమైన పార్క్, ఓపెన్ జీమ్ తో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. వీధుల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చిన్న పిల్లలపై, వృద్ధులపై దాడులు జరుగుతున్నాయి అని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించుకోగ ఎమ్మెల్యే స్పందించి వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్, AE భూమేష్, బిజెపి నాయకులు మఠం పవన్, నాగరాజు అంబాదాసు, బుస్సాపూర్ శంకర్, చంద్రశేఖర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో పాల్గొన ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందన్



**చట్టం మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా మోస్రా మండలానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందన్ ముందుగా చింతకుంట బస్టాండ్లో మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కానీ బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మారుస్తామని చెప్పారు ఎన్నికల్లో వాళ్లకి 242 సీట్లు వచ్చినాయి. గాంధీ ఆలోచనలకు వ్యతిరేకంగా పని చేస్తామని బహిరంగంగా చెబుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వాటికి తిప్పికొడ్తామని తెలియచేసారు. రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని అన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాజ్యాంగాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొత్తిమీర కార్ లక్ష్మణ్, మోస్రా మండల కోఆర్డినేటర్ అంతి రెడ్డి విజయపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఇంతియాస్, sc సెల్ అధ్యక్షులు సాయిలు, చింతకుంట మాజీ సర్పంచ్ కె. విమల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఏంటికల శంకర్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు తోటరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినారాయణ, ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాసాయ గౌడ్, సైనా పురం నర్సారెడ్డి, అశోక్, జలీల్, చింతకుంట గ్రామ అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఎండి ఇస్మాయిల్, గజ్జి నారాయణ, శ్రీకాంత్, ఎండీ గఫర్, ఎండీ గౌస్, అబ్దుల్ ఖాదర్, ఎండీ తాజు, ఈరపురం గంగాధర్, పల్లె గంగాధర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ సైదాకు భద్రాచల ప్రసాదం అందజేసిన రామకోటి రామరాజు



**చట్టం సిద్దిపేట ( దుబ్బాక ) :** భద్రాచలం దేవస్థాన సీతారాముల కళ్యాణ ప్రసాదం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బుధవారం నాడు గజ్వేల్ సిఐ సైదాకు, ఇతర పోలీస్ శాఖ వారికి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా సి.ఐ సైదా మాట్లాడుతూ భద్రాచలం సీతారాముల కళ్యానానికి మా చేతుల మీదుగా గోటి తలంబ్రాలు భక్తితో ఓలిచి అందించామని, ఆ భద్రాచల రాముని ప్రసాదం పొందడం సంతోషంగా ఉందన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న భక్తి సేవకు అభినందనలు తెలిపారు.

# ఒలింపియాడ్ ప్రశంస పత్రాలు పొందిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఒలింపియాడ్ ప్రశంస దృవ పత్రాలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ధ్రువపత్రాలను విద్యార్థులకు అందజేశారు. 8వ తరగతికి చెందిన ఎస్. రక్షిత (గణితం విభాగం నుండి), 9వ తరగతి విద్యార్థి కె. తేజేశ్వర్ (సైన్స్ విభాగం నుండి) మోడల్ స్కూల్ శంకరపట్నం నుండి ఒలింపియాడ్‌కు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా వారు ధ్రువపత్రాలు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. సరిత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పాఠశాల దశలోనే విద్యార్థులలోని సైన్స్ మరియు గణిత ప్రతిభను పెంపొందించడానికి ఒలింపియాడ్ ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమం అని విద్యార్థులందరూ గుర్తించాలని సూచించారు.ఉదయం పాఠశాల ప్రార్థన సమయంలో ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రశంసించారు మరియు అభినందించారు. పాఠశాల తరపున వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎస్. రజిత, ఆర్. రజిత, స్వప్న, సైన్స్ ఉపాధ్యాయులు రాజు, సతీష్, శివశంకర్, వనజ, మధుకర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలతో మహిళా సంఘాల బలోపేతం



**చట్టం, నిజాంసాగర్ :** మహిళా సంఘాల ఆద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడంతో మహిళా సంఘాల బలోపేతానికి సంకేతం అని పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ అన్నారు. ఆయన భుదవారం సుల్తాన్ నగర్ గ్రామంలో మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ..సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంతో రైతులు సన్న రకం వడ్లు పండించేందుకు ఆసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు, మూడు రోజుల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాలో నగదు జమ చేస్తుందని అన్నారు. దళారులను నమ్మి పోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పండరి, బ్రహ్మం, ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, సిసి ఏలే శ్రీకాంత్, గ్రామ సంఘం అధ్యక్షురాలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

- ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు
- హట్టహసంగా కొనసాగిన స్నాతకోత్సవం
- ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




**చట్టం, తూప్రాన్ :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని కల్లాకపటం తెలియని చిన్నారులు భగవంతునితో సమానమని సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. బుధవారం ఉదయం తూప్రాన్ లోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో నిర్వహించిన స్నాతకోత్సవ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించి అందరినీ మంత్ర ముగ్ధులను చేసిన యాజమాన్యానికి అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్లే, నర్సరీ, జూనియర్ కేజీ, తర్వాత సీనియర్ కేజీ విద్యార్థులకుక రతాళధ్వనుల మధ్య పట్టా సర్టిఫికేట్ లను డాక్టర్ జానకిరాము కర కమలమూలతో అందజేశారు. స్నాతకోత్సవ గ్రాడ్యుయేషన్ వేడుకలు హట్టహసంగా ఆద్యంతం ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్ లు ఆహుతులను ఎంతోగాను అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ బుడి బుడి నడకల చిన్నారులను భాల మేధావులుగా తీర్చి దిద్దడానికి ఉన్నత విద్యఅభ్యసించిన సైనతు హుసేన్ నేడు తూప్రాన్ పట్టణంలో ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ ను అన్ని హంగూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విజయ పరంపరలో ఎదురులేని ఓ మహోన్నత వ్యక్తిగా చిన్నారుల కోసం అంకితం చేసిన మహనుబావుడు. అతి తక్కువ ఫీజులతో ఎక్కువ శ్రమతో కృషి చేస్తు అందరిచే శబాష్ అనిపించు కుంటున్న సైనతు మాసేన జీవితం అందరికి ఆదర్శం అని కొనియాడారు. యు.కే.జీ.లో అత్యంత ఉత్తను ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంక్ సాంధించిన బాల మేధావులకు అర్ట్ అండ్ స్మార్ట్స్ ప్లే స్కూల్ స్నాతకోత్సవ వేధికగా గ్రాడ్యుయేషన వేడుకలను ఇంత ఘణంగా నిర్వహించి సర్టిఫికెట్ ప్రధానం మా చేతుల మీదుగా అందించడం చాలా సంతోషంగా అనందంగా ఉందన్నారు. చిన్నారులను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపోందించినందుకు ముందుగా పాఠశాల యాజమాని సైనత హుసేన్ అలాగే క్రియా శ్రీలక పాత్ర పోషించి రక్తికటించిన టీచర్స్ ఏం. మౌనిక, ఎం. రామలక్ష్మి, ఎం. శిరీష, ఎండి షకీలా అనే గురువులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని అన్నారు. యు.కే.జీ పట్టా సర్టి ఫికేట్ అందుకున్న బహుముఖ ప్రజ్ఞ పాఠవాలు ప్రదర్శించిని యు.కే.జీ విద్యార్థులు కే. పియాన్వీ, పి.హోత్ర, బి.హాద్య ప్రగ్న, తనూజశ్రీ లకు శుభాశిస్సులులతో అశిర్వదిస్తూ అభినందిస్తున్నాను అంటూ... జయహో.. విజయ హో ... అంటూ మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా చప్పట్లు తో హర్షం వ్యక్తం చేసారు. అలాగే ఇందుకు ముఖ్యమైన ఈ చిన్నారుల తల్లి దండ్రులు కాబట్టి వారందరిని పేరు పేరునా స్వాగతం పలుకుతూ ఆర్ట్ అండ్ స్మారీలు ప్లే స్కూల్ యాజమాన్యం తరపున ముఖ్యంగా నా తరపున తల్లిదండ్రులందరికి నా హృదయపూర్వకంగా అభినందనలు, ధన్యవాదములు తెలిపారు. పువ్వు పుట్టగానే పరిమలించును అనే విధంగా యు.కే.జీ విద్యార్థులు చూడ ముచ్చటగా తేజస్సు లతో ప్రకాశిస్తూ సృజనాత్మకుతతో నైపుణ్యం ప్రదర్శించి సామర్థ్యాన్ని తెలిపి వారి తెలివితేటలతో వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శించడం అద్భుతం అమోఘం, అనిర్వచనం, అద్వితీయం అని శ్లాఘించారు... చిన్నారి విద్యార్థులు విద్యాతో పాటు ఆటలు, పాటలు, డ్యాన్సులు ఒక్క టెమిటి వారిలో నిఘూఢమైన విశ్వ శక్తి ప్రదర్శించి కల్లా కపటం ఎరుగని నిర్మలమైన హృదయం చిన్నారులకు సొంతం అని తెలిపారు. బాల్య దశలో యు.కే.జీ విద్యను విజయవంతంగా పూర్తి చేసిన శుభ సందర్భంగా వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. జీవితంలో చిరకాలం గుర్తుండేలా స్నాతకోత్సవ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పట్టా సర్టిపకేట్ అందుకోవడం ముందదుగుగా, మొదటి విజేతగా ప్రకటించి అర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యజమాని సైనతు హుసేన్ కు పలితం దక్కుతుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి అంకితభావం టోల్ నిరంతరం సాధన చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకొని ఓక్కో మెట్టు ఎక్కుతూ విజయ వంతంగా ముందుకు సాగుతూ స్కూల్ పేరు తల్లి దండ్రుల పేరు, ఉరు పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప చేస్తారనీ అన్నారు. ఈ ప్రారంభ బాల్య కాలంలో మొదట అక్షరాలు, పదాలు పలకడం, క్రాల్ చేయడం, నడవడం, నేర్చుకోవడం లో ఓ వైపు తల్లి దండ్రులు, మరోవైపు ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ టీచర్లు పెద్ద పాత్ర పోషించారన్నారు. నాణ్యమైన సంరక్షణ లో అబ్యాస సామర్థ్యం, స్థిరత్వంతో బాల్య అభివృధికి ప్రయోజనం చేకూరి సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బాహోద్వేగంలతో పరస్పర అవగాహనతో పోత్సహకం లభిస్తుందన్నారు. అర్ట్ అండ్ స్మార్ట్స్ ప్లే స్కూల్ యాజమానీ సైనత్ పుసేన్ ఎమ్మెసి, బిఈడి లాంటి ఉన్నత విద్య అభ్యసించి పెద్ద పెద్ద కార్యలేట్ విద్యా సంస్థల్లో పని చేసిన తన అనుభవాన్ని అంతా రంగరించి తూప్రాన్ ప్రాంతం చిన్నారులకు అందిస్తున్న వారి సేవలు ఇక్కడి విద్యార్థులను ప్రయోజకులను చేస్తున్నందున వారికి ధన్య వాదాలు తెలిపారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ సైనథ్ హుసేన్ స్వాగతం ఉపన్యాసం చేయగా ఎం.రామలక్ష్మి హోస్టింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ సైనథ్ హుసేన్, డైరెక్టర్ గౌసియా, ప్రముఖ రాజకీయ నాయకుడు మన్నెం ప్రభాకర్ గుప్త, టీచర్స్ ఎం.మౌనిక, ఎం.రామలక్ష్మి, ఎం.శిరీష, ఎం.డి.షకీలా, విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి : సిపిఎం డిమాండ్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని NTR చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక, ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని, ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.900 గా ఉందని, 50పెరగడంతో రోజుకు సుమారు 950 సిలిండర్ లను గృహ వినియోగదారులకు దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, నవీన్, నాయకులు శ్రీనివాస్, యాదయ్య, జంగయ్య, రాములు, జంగయ్య, వెంకట్, వెంకటయ్య, గోపాల్, అలవేలు ఆంజలయ్య, మొహమ్మద్ అల్లీ తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంచలన నిర్ణయం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వ జి.ఒ 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ఆర్జీయూకేటీ బాసరలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదనపు భాధ్యతలను స్వీకరించలేమంటూ వారు ఉపకులపతి కి తమ మూకుమ్మడి రాజీనామా లేఖను సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా టీచింగ్ తో పాటు పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, వారి సేవలకు గుర్తింపు లేకపోవడమే కాకుండా, క్రమబద్ధీకరణకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మేము న్యాయమైన డిమాండ్లను సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ స్పందన శూన్యం. ఈ పరిస్థితుల్లో అదనపు భాధ్యతలు నిర్వహించడం అన్యాయం. అందుకే ఈ రాజీనామా ఒక్కటే మాకు మిగిలిన మార్గం, అని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల వద్దకే పోలీస్ సేవలు



**ఆదిలాబాద్:** పోలీస్ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 'మెసేజ్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ తెలిపారు. జిల్లాలో దూరప్రాంతాల్లో ఉన్న వారు ఫిర్యాదు చేయాలన్నా..ఏదైనా ఘటనకు సంబంధించి సమాచారం అందించాలన్నా నేరుగా తనకే వాట్సాప్ నంబర్ 8712659973 ద్వారా మెసేజ్ చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. సమస్యలపై పూర్తి వివరాలను రాసి వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగినా వెంటనే సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటాయని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

# రామాలయంలో పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి గ్రామంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన రామాలయ కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సీతారాముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానం ప్రసాదం ఆలయం అధికారులకు అందజేయగా ఆలయం వారు శాలువతో రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలు రోడ్డెక్కిన రైతులు



**చట్టం శంకరపట్నం :** మండల కేంద్రం ఒక్కసారిగా ఆందోళనలతో వేడెక్కిపోయింది. బుధవారం ఉదయం నుంచే కరీంపేట, కేశవపట్నం గ్రామాలకు చెందిన రైతులు గుండెల్లో ఆందోళనతో మండల కేంద్రానికి చేరుకున్నారు. వారి ముఖాల్లో తమ కళ్లెదుటే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవాలనే తపన స్పష్టంగా కనిపిస్తోంది. సమయం గడుస్తున్నా సాగునీరు అందకపోవడంతో వారి ఆవేదన కట్టలు తెంచుకుంది. చేసేదేమీ లేక, తమ గోడును ప్రభుత్వానికి వినిపించేందుకు వారంతా జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మా వరి పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయి సారూ... ఎస్సారెస్పీ నీళ్లు చివరి తడి ఇస్తే బతికిపోతాయి," అంటూ రైతులు ఆవేదనతో నినాదాలు చేశారు. వారి గొంతుల్లో నిస్సహాయత, ఆగ్రహం కలగలసి వినిపించాయి. రహదారిపై రైతులు బైఠాయించడంతో క్షణాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రయాణికులు అసహనంతో ఎదురుచూస్తుండగా, రైతులు మాత్రం తమ డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తూనే ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న శంకరపట్నం ఏఎస్ఐ సుధాకర్ వెంటనే తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని అంచనా వేసిన ఆయన, రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను ఓపికగా విన్నారు. "మీ బాధ మాకు అర్థమైంది. ఉన్నతాధికారులకు మీ సమస్యను తెలియజేస్తాం. దయచేసి ఆందోళన విరమించండి," అని ఆయన నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సుధాకర్ మాటలకు కొంత శాంతించిన రైతులు, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారనే నమ్మకంతో ఆందోళనను విరమించారు. అయితే, తమకు తక్షణమే సాగునీరు అందించకపోతే మళ్లీ ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఎండిన పంటలతో నిండిన వారి పొలాలు ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్నాయి.

# గోర్గల్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో భుదవారం పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. జై బాపు, జై భీమ్, జై సంవిధన్, అభియన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, కలసికట్టుగా పోరాడుదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ సందర్శించిన ఉత్తర ప్రదేశ్ సర్పంచ్ల బృందం



**చట్టం నస్రుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లాలోని నసురుల్లాబాద్ మండలం అంకోల్ క్యాంప్ గ్రామంలో సోలార్ ప్లాంట్ ను ఉత్తరప్రదేశ్ కు సర్పంచ్ల బృందం సందర్శించారు. సోలార్ ప్లాంట్ యొక్క వినియోగంపై వారు స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరమణ రాముతో కలిసి సోలార్ ప్లాంట్ యొక్క పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ సర్పంచ్ బృందం, ఎంపీడీవో సూర్యకాంత్, సిడిపిఏ , ఏపిఎం గంగాధర్, ఈజీఎస్, సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఆన్లైన్ ఆఫ్లైన్ బెట్టింగులకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు...

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలో ఆన్లైన్ ఆఫ్లైన్ బెట్టింగులకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు... సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితులై సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్ఫోర్స్తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## పోషణ్ పక్వాడ పోస్టర్ల ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. చిన్నారులు, గర్భిణిలలో రక్త హీనత ను నియంత్రించేందుకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి పోషన్ పఖ్వాడా (పోషణ పక్షం) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 8 నుంచి 22 వరకు జిల్లాలో పోషన్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహార లోపంపై విస్తృత అవగాహనా కలిగేలా ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, ఏసిడిపిఓ నాగలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఎం.సి.ఎచ్ వైద్యులు సరోజ, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్న సురభి నవీన్ కుమార్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొని శ్రీశ్రీశ్రీ పరమ హంస పరివ్రాజ కాచార్య శ్రీశ్రీ 1008 శ్రీ సుదర్శన ఆశ్రమ దండి స్వామీజీ కాశీ అఖిలభారత దండి పిఠాదిశ్వరులు తెలంగాణ తో కలిసి జెండా ఊపి యాత్రను ప్రారంభించినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ధార్మిక సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కోరుట్ల పట్టణ, నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, ప్రముఖులకు, హిందూ సంఘాల నాయకులకు, హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాములకు, సనాతన ధర్మ పరిరక్షణ సమితి నాయకులకు, కోరుట్ల పట్టణ హిందూ బంధువులకు ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ ఒక మామ్మారి



**చట్టం ముస్తాబాద్ :** క్రికెట్ బెట్టింగ్ ఒక విధ్వంసక వ్యాధని, ఒక్కసారి బానిస అయితే కుటుంబం మొత్తం బాధ పడుతుందని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ హెచ్చరించారు. ఐపిఎల్ మ్యాచ్లు ప్రారంభమైన నేపథ్యంలో ప్రదానంగా యువతను ఉద్దేశించి బెట్టింగ్ల వల్ల కలిగే నష్టాలను, దాని ఫలితంగా దారి తీసే పరిస్థితులను ఒక ప్రకటనలో వివరించారు. బెట్టింగ్లు పాల్గొనే వారు మొదట సరదాగా కాస్తారని, మొదటి సారి, రెండవ సారి వస్తుందని, దీంతో వారిలో ఆశ మొదలవుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాస్తారని, ఈసారి వచ్చిన సొమ్ము, అదనపు వడ్డీతో సహా మొత్తం పోతుందని తెలిపారు. బెట్టింగ్కు ఒక్కసారి వ్యసన పడితే ఏదో ఒక రోజు అదే మనల్ని నలుగురిలో నిలబెడుతుందని హెచ్చరించారు. బెట్టింగ్లో లాస్ అయ్యి, పరువును కాపాడుకోలేక నలుగురిలో అవమానం పడి, సమాజంలో తలెత్తుకోలేక మృతి చెందడం, ఊరు వదలి వెళ్లిపోవడం, ఇలా అనేక కోణాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని యువత ఎలాంటి బెట్టింగ్లకు పాల్పడవద్దని సూచించారు. బెట్టింగ్ దందాపై పోలీసు నిఘా ఉందని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడుతున్న వారు నిఘాలో బయట పడితే ఖచ్చితంగా గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఐపీఎల్ మ్యాచ్లు క్రికెట్ గ్రౌండ్లో ఆట, కానీ బయట ఒక పెద్ద బిజినెస్, ఒక క్రికెట్ నిర్వహణకు లక్షలల్లో ఖర్చులు అయితే బెట్టింగులు మాత్రం కోట్లలో పడగలెత్తుతున్నారని, చిన్న చిన్న బెట్టింగులకు పాల్పడి మధ్య తరగతి కుటుంబాలు చిన్నా బిన్నం అయిపోతున్నాయని, కుటుంబాలే రోడ్డున పడుతున్నాయన్నారు. ఐపిఎల్ మ్యాచులను కేవలం చూసి ఆనందించాలే తప్పా, వేరే చెడు మార్గాల ద్వారా పెడ దారిన పడవద్దని ఆయ సూచించారు. బెట్టింగ్కి పాల్పడినట్టు తెలిసినా వెంటేనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమం అమలు తీరుపై విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో ఆమె జూమ్ కాల్ మాధ్యమం ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమాన్నీ పక్కాగా అమలు చేయాలనీ ఆదేశించారు. విద్యార్థులందరికీ దశలవారీగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర ఆరోగ్య కార్డులను తయారు చేయాలని సూచించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలు, అవసరమైన ప్రత్యేక పోషక ఆహారం, మందులను వారి పోషకులకు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా క్విజ్ పోటీలను నిర్వహించాలన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే పలు కోర్సులను నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రత్యేక వేసవి శిబిరాలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, విద్యశాఖ అధికారులు సలోమి కరుణ, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల వాన బీభత్సంతో అపార నష్టం




**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** గాలి దుమారం, వడగళ్ల వాన వల్ల మరో కొన్ని రోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన అన్నదాతలకు తీరని నష్టాన్ని కలిగించిన వడగళ్ల వాన బీభత్సం బాధాకర విషయమని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంట నష్టాన్ని అంచనావేసి వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్లకు నివేదికలను పంపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పలు జిల్లాలో రైతులు అనేక పంటలు నష్టపోగా, ఇళ్లపైకప్పులు ఎగిరిపోయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, లైన్ లు తెగిపోయి పలు గ్రామాలు అంధకారంతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నష్ట నివారణకై అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని పలు జిల్లాల కలెక్టర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల ,కార్మిక మరియు పెన్షనర్ల జయశంకర్ భూపాల పల్లి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 57 సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈరోజు స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి టీజి జేఏసీ చైర్మన్ బూరుగు రవి గారి అధ్యక్షతన వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని 15 లక్షల ఉద్యోగుల సంబంధించి 257 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల పెన్షనర్స్ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల నిర్ణయం మేరకు 33 జిల్లాలలో ప్రజాప్రతినిధులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన 57 పెండింగ్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేలా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకి ఈరోజు 57 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి సత్వరమే సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రితో మాట్లాడాలని అభ్యర్థించారు. గతంలో జేఏసీ రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెలాఖరు తర్వాత మీ యొక్క అన్ని ఆర్థికపరమైన & ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తా అని అని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సమస్యల పోరాటమే నేపథ్యంగా ఏర్పాటైన ఈ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో సదస్సులను ఏర్పాటు చేయడం జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఉద్యోగులతో సదస్సును ఏర్పాటు చేసి ఇక చివరిగా రాష్ట్రస్థాయిలో మహాధర్నా కు కూడా కార్యాచరణ ప్రకటిస్తు ఉద్యోగుల యొక్క సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి & మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో భాగంగా బుధవారం భూపాలపల్లి నూతన జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన బూరుగు రవి, సెక్రెటరీ జనరల్ శైలజ, అడిషనల్ సెక్రెటరీ జనరల్ రేగురి సుబాకర్ రెడ్డి, దశరథ్ ల నేతృత్వంలోని నూతన కమిటీ వెళ్లి ఎమ్మెల్యే సత్తన్న కి 57 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గ సభ్యులు అంతా పాల్గొని సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## నేడు ర్యాలంపాడుకు నిపుణుల కమిటీ



**చట్టం, గద్వాల:** నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగమైన ర్యాలంపాడు లీకేజీలను పరిశీలించేందుకు పూణే నుంచి ఐదుగురితో కూడిన నిపుణుల కమి టీ గురువారం జోగులాంబ గద్వాలకు రానున్నది. ఇప్పటి కే ఇరిగేషన్కు చెందిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలతో రూ.144 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పుడు సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్యస్) పూణేకు చెందిన నిపుణుల కమిటీ రిజర్వాయర్ను పరిశీలించేందుకు వస్తోంది. ఈ కమిటీ సభ్యులు దేశంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులు, వరదల నియంత్రణ, హైడ్రాలిక్ నిర్మాణాలు, నౌకాశ్రయాలు, వంతెనల నిర్మాణాలు, భౌతికశాస్త్రం, గణిత నమూనాల అధ్యయనాలలో సేవలు అందించే వారు కావడంతో వారి సూచనలను తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. ఈ నిపుణుల కమిటీ గతంలో ఇచ్చిన నివేదికకు ఓకే చెబితే వెంటనే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నిపుణులు ఆ నివేదికలో మార్పులు, చేర్పులతో సూచనలు చేస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

**గట్టు ఎత్తిపోతలకు ర్యాలంపాడే ఆధారం..**

గట్టు ఎత్తిపోతల పథకానికి ర్యాలంపాడు రిజర్వాయరే ఆధారం.. దీని నుంచి 2.80 టీఎంసీలను ఎత్తిపోసి 33వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఇందుకోసం గజ్జలమ్మ గుట్ట దగ్గర 1.32 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. అంటే గట్టు ఎత్తిపోతల పథకం విజయవంతం కావాలంటే ర్యాలయంపాడు రిజర్వాయర్ పటిష్టం కావాలి. అందుకే ప్రభుత్వం దీని మరమ్మతులపై దృష్టి పెట్టింది.

**మంత్రి సమీక్షతో కదిలిక..**

నెట్టంపాడు ఎత్తిపోతల పథకానికి గుండెకాయలాంటి ర్యాలంపాడు రిజర్యాయర్ లీకేజీలను అరికట్టేందుకు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి గత నవంబరులో ప్రాజెక్టుపై సమీక్షించడంతో ఫైల్ కదిలింది. ప్రస్తుతం ఆర్థిక శాఖ దగ్గర ఫైల్ పెండింగ్లో ఉంది. రూ.144 కోట్లతో లీకేజీలకు మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. రిజర్వాయర్ కట్టను కొంత తొలగించి కింది నుంచి గ్రౌటింగ్ చేస్తూ వెడల్పు చేయడం, మట్టితో గట్టిపరుస్తూ.. పాలిథిన్ షీట్స్ వేసి రిబిట్ మెంట్ నిర్మించాలని నిర్ణయించారు. అయితే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ముందు సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్ సైంటిస్టుల సూచనలు తీసుకోవాలని నిర్ణయించడంతో వారు రిజర్వాయర్ను పరిశీలించేందుకు పూణే నుంచి గద్వాలకు వస్తున్నారు.

## మహిళా సంఘాలకు కేంద్రం 15 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత

**చట్టం హైదరాబాద్ :** మహిళలకు స్వావలంభన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, మహిళా సంఘాలకు రూ. 15 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కేంద్ర ప్రభుత్వం అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు రూ. 16.5 లక్షల మేర రుణమాఫీ చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళలకు ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ మహిళలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు.బుధవారం నాడు తెలంగాణ మహిళా సాధికారత సమాఖ్య సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో ఎప్పుడూ తాము అబద్దం చెప్పలేదని, మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామనే చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లు అబద్ధాలు చెబుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 5 లక్షల మేర వడ్డీ లేని రుణాలు ఇస్తున్నదని, కానీ అబద్ధాలు చెప్పి మహిళలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు.

## బాధిత కుటుంబానికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత



**చట్టం, లోకేశ్వరం :** బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ రోజు లోకేశ్వరం మండల కేంద్రంలో ముథోల్ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో వచ్చిన లోకేశ్వరం మండలంలోని వట్టోలి గ్రామంనకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులు శివరతి ఎగ్గం చిన్న సాయన్న 60000₹, చిన్న సాయన్న 60000₹, బండారి చిన్న సాయన్న వట్టొలి 20000₹ రూపాయల చెక్కులను లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముథోల్ నియోజకవర్గ సేవాదల్ అధ్యక్షులు సోమ సుధీర్ రెడ్డి,వట్టోలి మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాపుజీ అడుగుజాడల్లో నడవాలి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..




**చట్టం, రామకృష్ణాపూర్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ అమరవాది నందు చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కార్యక్రమ సమన్వయకర్త అంజన్ కుమారులు కలసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. మహాత్మా గాంధీ 1924 సంవత్సరంలో ఎఐసీసీ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షత వహించి బెల్గాం సమావేశనికి నేటికీ 100 సంవత్సరాల పూర్తి అయిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ తెలియజేయడానికే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాపు అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ ఔనత్యాన్ని, ఆవశ్యకతను తెలుసుకోవాలని, రాజ్యాంగ అభివృద్ధి ఫలలను బడుగు బలహీన వర్గాలకు అందజేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను, ఎన్నికల హామీలను నెరవేర్చటం రాజ్యాంగంలో భాగమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామ శివారు రాంసింగ్ తండ గ్రామ పంచాయతీకి చెందిన బాదవత్ నంద అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట విద్యుదాఘాతంతో దగ్ధం అయింది. మంగళవారం సాయంత్రం విచిన గాలికి విద్యుత్ వైర్లు రెండు ఆనుకొని ఏర్పడిన మంటతో మొక్కజొన్న పంట దగ్ధమైనట్టు రైతు నంద తెలిపారు. ఈవిషయం గురించి రాంసింగ్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భోజీ నాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చరవాణి ద్వారా తెలియజేయడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని చేరుకొని దగ్ధమైన పంటను పరిశీలించారు. అనంతరం రైతు నంద తో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధైర్య పడవద్దని తనను ఆదుకుంటానని భరోసానిచ్చారు. వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, బొల్లెపల్లి మాజీ ఎంపీటీసీ అర్రెమ్ వీరస్వామి, గుండెంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి శ్రీనివాస్ గౌడ్, తేజావత్ రామ్ సింగ్ తండ కాంగ్రెస్ పార్టీ బోడ బోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణ పటేల్ కు మహదేవ్ కాటి ఆహ్వానం




**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ కు పార్టీ కార్యాలయంలో తమ స్వగృహం నందు బుధవారం తానూర్ మండల్ తొండాలం గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు మా గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించి మహాదేవుని కాటికి రావాలని కోరుతూ ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. 21 ఏప్రిల్ ఉదయం 7 గంటలకి శ్రీ మహదేవ్ మందిరంలో శివలింగం స్తాపించుటకు తొండలం గ్రామస్టులు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి బుధవారం మాజీ శాసన సభ్యులు భోస్లే నారయణ రావు పటేల్ ఆహ్వానిచారు. ఇట్టి కార్యక్రమానికి శివానంద శివ చారి మహారాజ్ తంబలూర్, సిద్ధదయాల మహారాజ్ వీరు పాక్ష శివ చార్ మహారాజు పాల్గొని శివ లింగం ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు. ఇందులో తొండలం గ్రామ సర్పంచ్ లస్మన్న, మందిర కమిటి చైర్మన్ కిషన్, వైస్ చైర్మన్ అరవింద్ రెడ్డి,మెంబెర్ శంకర్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని టౌన్ కార్మిక సంఘం అధ్యక్షులు. గోని. భూమయ్య. అధ్యక్షతన బిచ్కుంద జిపి కార్మికుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. హాజరైన. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 30 40 సంవత్సరాల నుండి పంచాయతీని నమ్ముకుని సేవలు చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు. ఉద్యోగ భద్రత లేనటువంటి పరిస్థితి దాపురించిందని. ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని సురేష్ గొండ అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి గారే స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని హామీ నేటికి నెరవేరలేదని. గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తామని. మల్టీ పర్పస్ విధానం రద్దు చేస్తామని. ఉద్యోగ భద్రత కల్పిస్తామని. 34 రోజుల సమ్మె సందర్భంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలన్నీ అమలు చేస్తుందని. కొన్ని గ్రామపంచాయతీలలో గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీ చేయించినప్పటికీ ఎస్ టి ఓ లలో నిధులు లేక నిలిచిపోయాయి తప్ప వేతనాలు వచ్చిన పరిస్థితి లేదని గత ఆరు నెలలుగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యంలేని ఇతర పనులను అనారోగ్యానికి గురవుతున్నారని కార్మికులు చనిపోయిన ఇన్సూరెన్స్ సౌకర్యం లేక కార్మిక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి అక్కడక్కడ వస్తుందని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత్త ధరణి అవలంబిస్తుందని 51 జీవో సవరించాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని. కారోబార్. బిల్ కలెక్టర్లకు. ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మనెంట్ చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి సురేష్ గొండ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. భూమయ్య. సుశీల బాయ్. సాయిలు. మాణిక్. శకుంతల. సావిత్రి. లక్ష్మి. గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు..




**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏమైంది లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు చెప్పారు. ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లంకు చెందిన షాదుల్ గ్రామంలో గల వెయ్యి గజాల ప్లాటులో తన వాటా ఇవ్వాలని తల్లి సబేరా బేగంతో గొడవ పడేవాడు. తల్లితో గొడవ వద్దని షాదుల్కు ఆయన తమ్ముడు ముజీబ్ సర్ది చెప్పేవాడు. ప్లాటు విషయంలో అడ్డు వస్తున్న ముజీబ్ ను చంపాలని షాదుల్ నిర్ణయించుకున్నాడు. 2021 మే 14న రంజాన్ సందర్భంగా ఇంటికి వచ్చిన ముజీబ్ ను షాదుల్ కత్తితో పొడిచి చంపాడు. ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలి...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కమిషనర్ అశ్రిత్ కుమార్ పురపాలక సంఘం నందు ఏర్పాటు చేసినటువంటి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ మరియు సమాచార కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 50,000 నుండి గరిష్టంగా 4 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలను యువతకి అందించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం తీసుకురావటం జరిగిందని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చివరి అవకాశం ఉందని కావునా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సరైన పత్రాలను పురపాలక సంఘంలో ఏర్పాటు చేసినటువంటి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ మరియు సమాచార కేంద్రంలో అందజేయాలని మరి ఏవైనా సందేహాలు, సమాచారం అవసరం ఉన్నట్లయితే ఇట్టి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ, సమాచార కేంద్రంలో సంప్రదించాలన్నారు. అందులో భాగంగా పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ మరియు సమాచార కేంద్రాన్ని పరిశీలించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలని అధికారులు సూచించారు. వారి వెంట సాయి కృష్ణ(టి ఎం సి), రమ్య, జ్యోతి(సి ఓ) లు తదితరులు ఉన్నారు.

## వడ దెబ్బతో వ్యవసాయ కూలీ మృతి..

**చట్టం /పరకాల :** పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన కుసుంబ మోతే రావు రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారి లాగే ఏప్రిల్ 8న కూలి పనికి వెళ్తూ వడదెబ్బ తాకడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబ యజమాని మరణించడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. మోతే రావుకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం /పరకాల :** పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రి నల్లెల్ల ఐలయ్య మంగళవారం మరణించగా బుధవారం వారి అంతిమయాత్రలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, నాయకులు దామ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి టు హైదరాబాద్




**హైదరాబాద్:** ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లుఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది.

## జై భీమ్... జై బాపు...




**చట్టం భీంగల్ :** ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో 5.వరోజు భీంగల్ మండల్ 1,మెండోరా 2.బాబా పూర్ 3,కుప్కల్ 4,జాగిర్యాల్ 5,సుదర్శన్ నగర్ తండా 6, సంతోష్ నగర్ తండా గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొదిరే స్వామి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మహనీయులైన మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ దేశంలో మత వీద్వేషాలను రెచ్చగొడుతున్నారని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి భారత కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టిందని, తెలిపారు. ఇలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల కోసం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని, గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు ఉచిత సిలిండర్ ఫ్రీ బస్సు, మహిళలకు, వడ్డీ లేని రుణాలు, రైతులకు రైతు రుణమాఫీ రైతు భరోసా సన్నబడ్లకు బోనస్, రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ మొదలగు పథకాలను ప్రజలకు అందించి బడుగు బలహీన వర్గాల కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నారు. కావున రాబోయే రోజుల్లో మహిళలు రైతులు ప్రజలంతా కూడా రేవంతన్న కి వెంట ఉండి ఈ మా ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్ బీసీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు, అనంత్ రావు,గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగేంద్రబాబు, బాల్కొండ నియోజకవర్గ యువజన అధ్యక్షులు చరణ్ గౌడ్, భీంగల్ మండల మహిళా అధ్యక్షురాలు కల్పన, గంగామణి, రాజేశ్వర్ గౌడ్, మురళి, దైడి.సురేష్, పల్లె శేఖర్, లింబాద్రి, రమేష్, కిసాన్, మిరాజ్, కలీం, కిస్తోడ బాబన్న, రాగుల మోహన్, పిట్ల్ శీను, సురేష్, సాగర్ కృష్ణ కిషన్ గంగాధర్ నారాయణ బొర్రన్న, అప్పల రాజేశ్వర్, శ్రీను, రత్నం, ప్రశాంత్ శ్రీకాంత్, సురేష్, కుర్తి లాల్ , శివ గంగులి, గోపి, విగ్నేష్, రాకేష్, జుబేర్, అఖిం, గంగా బాపు తదితరులు పాల్గొన్నారు

## ఒకే రాష్ట్రం.. ఒక ఆర్ఆర్‌బీ అమలుకు ముహూర్తం ఖరారు..!




**చట్టం:** ఒకే రాష్ట్రం ఒక ఆర్ఆర్‌బీ విధానం ఈ ఏడాది మే ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. ఇందుకు సంబంధించి టిఫికేషన్ విడుదల చేసింది. దాంతో 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీయ బ్యాంకులను (RRB) కన్సాలిడేట్ చేయనున్నది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా 11 రాష్ట్రాల్లోని 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణకు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది పూర్తయితే ఈ బ్యాంకుల సంఖ్య 43 నుంచి 28కి తగ్గనున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 200405 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఆర్‌బీల నిర్మాణాత్మక ఏకీకరణను మొదలుపెట్టింది. ఇందులో ఇప్పటి వరకు మూడు దశల్లో 202021 నాటికి ఆర్ఆర్‌బీల సంఖ్య 196 నుంచి 43కి తగ్గింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం.. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు చట్టం 1976లోని సెక్షన్ 23A (1) ప్రకారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్న ఆర్ఆర్‌బీలు ఒకే సంస్థగా మారనున్నాయి.ఆంధ్రప్రదేలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం చేయబడి.. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా మారతాయి. కొత్త బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అమరావతిలో ఉండనుండగా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేయనున్నది. యూపీలోని బరోడా యూపీ బ్యాంక్, ఆర్యవర్ట్ బ్యాంక్, ప్రథమ యూపీ గ్రామీణ బ్యాంక్ ఉత్తర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో విలీనవుతాయి. ప్రధాన కార్యాలయం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పాన్సర్‌షిప్ కింద లక్నోలో ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో, బంగియా గ్రామీణ వికాస్, పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తరబంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ విలీనం చేయబడి పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్‌గా మారుతాయి.ఇదే తరహాలో మిగతా ఎనిమిది రాష్ట్రాల్లోనూ ఆర్ఆర్‌బీలు విలీనమవుతాయి. ఆర్ఆర్‌బీలో కేంద్రానికి 50శాతం వాటా ఉంటుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు స్పాన్సర్ వాటా 35శాతం, రాష్ట్రాలకు 15శాతం ఉంటుంది. సవరించిన చట్టం ప్రకారం.. వాటాను తగ్గించిన తర్వాత కూడా.. కేంద్రం, స్పాన్సర్ బ్యాంకుల వాటా 51శాతం కంటే తక్కువ ఉండకూడదు. బ్యాంకులకు రూ.2వేల కోట్ల మూలధనం ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం, అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు రూ.2వేల కోట్ల అధీకృత మూలధనం ఉంటుంది. ఇదిలా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, కళాకారులకు రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ఆర్ఆర్‌బీ యాక్ట్ కింద ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేశారు. ఇందులో కేంద్రానికి 50శాతం, స్పాన్సర్ బ్యాంకులకు 30శాతం, రాష్ట్ర ప్రభుత్వాలకు 15శాతం వాటా ఉంటుంది. ప్రస్తుతం 26 రాష్ట్రంలో 43 ఆర్ఆర్‌బీలు ఉండగా.. ఈ సంఖ్య 28 తగ్గుతుంది.

## సింగపూర్‌లో అగ్నిప్రమాదం.. పవన్ కుమారుడికి గాయాలు



**సింగపూర్/విజయవాడ:** సింగపూర్‌లో మంగళవారం జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడితో పాటు మరో 19 మందికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనలో పదేండ్ల బాలిక మృతి చెందిందని అధికారులు తెలిపారు. రివర్ వ్యాలీ రోడ్‌లోని మూడంతస్తుల షాప్ హౌస్‌లో మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ (8) చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాద సమయంలో ఏర్పడిన పొగ పీల్చడం వల్ల అతడి ఊపిరితిత్తులపై ప్రభావం పడిందని ఆ పార్టీ వెల్లడించింది. శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ పవన్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు

## నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చట్టం, కుబీర్ :** కుబీర్ మండలంలోని దొడర్ణ తండ 1 నంబర్ లో 400000₹లక్ష రూపాయలు సీసీ రోడ్డు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ నిధులు మంజూరు చేసినందుకు ఈ రోజు కుబీర్ మండలం మహిళా అధ్యక్షురాలు రాథోడ్ నికిత ఆధ్వర్యంలో దొడర్ణ తండ 1 నంబర్ గ్రామం లో సీసీ రోడ్డును ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో కుబీర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బషీర్ మరియు బంక బాబు సందీప్ గ శివాజీ, లవకుశ్ మల్లయ్య విట్టలేశ్వర్ వారితో పాటు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీలో సేవలు అందించడం అభినందనీయం



**చట్టం, భైంసా :** దేశం రక్షణ కోసం ఆర్మీలో 19 సంవత్సరాల పాటు పని చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం దేగాం గ్రామానికి చెందిన సిందే సందీప్ పటేల్ ఆర్మీలో 19 సంవత్సరాల పాటు పని చేసి రిటైర్డ్ అయినా సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బాసర మండల కేంద్రానికి చెందిన జంగం మల్కన్నకు ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల కింద 28500 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, నాయకులు లింగన్న, కిషన్ పటేల్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో ఉంచితే జైలుకే



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** కంటికి రెప్పలా కాపాడుకొని అల్లారు ముద్దుగా పెంచిన పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లి తండ్రులను పోషించకపోవటం వలన నేరుగా తల్లిదండ్రులు నిర్మల్ జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల నీ కలిసి వారి బాధ నీ వినిపించుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మాట్లాడుతూ జిల్లాలోని ఎవరైనా సరే తల్లిదండ్రులను పోషించకుండా వారిని దూషించడం కొట్టడం వృద్ధాశ్రమంలో ఉంచడం సరైన పద్ధతి కాదని ఎవరైనా ఇటువంటి పనులకు పూనుకుంటే నేరుగా వారికి జైలు శిక్ష ఉంటుందని తెలిపారు ఇప్పటికే కొందరు వృద్ధ దంపతులు నాకు నేరుగా తమ తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పరవమై తమ బాధలు వింటే వాస్తవానికి అందరికీ తల్లిదండ్రులు ఉన్నారు ఇటువంటి బాధలు ఎవరికి కూడా రాకూడదని ఆమె అన్నారు. దిలావార్పూర్ కి చెందిన బెల్ల నర్సయ్య, తన పెద్దకుమారుడు అయినటువంటి బెల్లాల లక్ష్మీనారాయణ తండ్రి పేరుమీద ఉన్న మొత్తం ఆస్తిని తన పేరుమీదకు రిజిస్ట్రేషన్ చేయించుకుని కన్నా తల్లి దండ్రులనే కాకుండా తన సోదరులను కూడా మనో వ్యధ గురిచేస్తూ పదే పదే గొడవలు పడుతూ వారిని వృద్ధాప్యంలో మనోవ్యధ కు గురిచేస్తున్నాడు. అతని వల్ల ఈ వృద్ధ తల్లి తండ్రులు మానసిక క్షోభకు గురి అవుతున్నారు. ఇట్టి విషయంపై ఈ రోజు జిల్లా ముఖ్య కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ నీ కలసి వారి బాధ నీ చెప్పుకోవటం జరిగింది. తన పెద్దకుమారిడి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ వారిని అక్కున చేర్చుకుని అంత విన్న వేణు వెంటనే దిలావార్పూర్ ఎస్ఐ సందీప్ కి తగిన చర్యల నిమిత్తం ఆదేశించడం జరిగింది. వీరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాకు విశేష స్పందన...




**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాకు పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత తృతీయ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు మోహన్ మరియు బ్రహ్మానంద రెడ్డి లు పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఫలితాలను త్వరలో తెలియజేస్తామన్నారు కళాశాల ప్రిన్సిపాల్ కె .అశోక్ మాట్లాడుతూ ఎంఎస్ఎన్ (MSN)కంపెనీ తో ఏం ఓ యు(MOU) కుదుర్చుకున్నామని ప్రతి ఏటా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు , రసాయన శాస్త్ర అధ్యాపకులు T.సంతోష్,R.హన్మండ్లు అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్రిక విలేకరి కూతురు వివాహ వేడుకలో మాజి ఎమ్మెల్యే హన్మంత్ శిందే



**చట్టం బిచ్కుంద:** బిచ్కుంద నవ తెలంగాణ పత్రిక విలేకరి శ్రీనివాస్ కూతురి పెళ్లి వేడుకలలో పాల్గొన్న జుక్కల్ బి ఆర్ యస్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ శిందే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు వారితో పాటు సొసైటీ వైస్ చైర్మన్ యాదరావు, DR రాజు, బస్వారాజ్ పటేల్, కప్ప గణేష్,మద్నూర్ మాజీ సొసైటీ చైర్మన్ పాకాల్ విజయ్, జుక్కల్ మాజీ సర్పంచ్ బోలి గంగాధర్ ఖాన్సబ్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా పని చేపించాలి



▶ ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

**చట్టం /పరకాల :** పరకాల మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో యంపీడీఓ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి తేదీ నుండి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా చూడాలని వారికి ప్రతి రోజూ 307 రూపాయలు వచ్చేలా పని చేపించాలని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు పని ప్రదేశంలో మస్టర్ ప్రకారం యన్.యం.యం.యస్ యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నారా లేదా అని వారంలో ఒకరోజు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రారంభం రోజు వెళ్లి కొలతలు చూపించి చివరి రోజు జరిగిన మొత్తం పనికి సంబంధించిన కొలతలు తీసుకుని అదే రోజు రికార్డు చేసి మండల్ కంప్యూటర్ సెంటర్ లో అప్పగించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కొలతలు చేసిన పనకి తగ్గట్టుగా చేశారా లేదా స్క్రూటినీ చేయాలని ఏపీఓ కూడా ప్రతి రోజూ ఏదో ఒక పని ప్రదేశాన్ని తనఖీ చేయాలని సూచించారు. కంప్యూటర్ ఆపరేటర్లు రోజు అందిన యంబీలు ఆదే రోజు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరు అయినారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
10.04.2025


# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...

- **జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ...**
- **రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం...**
- **కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చట్టం కోరుట్ల :** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసఫ్ నగర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేయించి యూసఫ్ నగర్ గ్రామం నుండి ప్రజలతో కలిసి తిమ్మాయపల్లి వరక రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర యూసుఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసుఫ్ నగర్ గ్రామంలో నుండి తిమ్మాయపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ముక్కెర లింబాద్రి, గుగ్గిళ్ళ సురేష్, ప్రియాంక, మండల మహిళా అధ్యక్షురాలు అచ్చ లావణ్య, నగునూరీ గంగాధర్, ఏలేటి శాశిందర్ రెడ్డి, బొల్లె నర్సయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గంగానర్సయ్య, నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, హైన్ల గణేష్, తిమ్మయ్య పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటి, ఉపసర్పంచ్ వెంకటి, పల్లపు అశోక్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చట్టం ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలంలోని చీకోడ్, గోపాల్పల్లి, రామలక్ష్మణపల్లె, తుర్కపల్లి, ముస్తాబాద్ గ్రామాల్లో ఏఎంసీ చైర్మన్ తలారి రాణినర్సింలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ జిల్లాలో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను అప్పజెప్పిందన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కరెడ్లకొండల్ రెడ్డి కాంగ్రెస్ చీకోడ్ గ్రామ అధ్యక్షుడు కొప్పు రమేష్ మాజీ ఎంపీటీసీ కొప్పు లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొండం రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ పడిగే ఆంజనేయులు మరియు చీకోడు మహిళా గ్రామ ఐక్య సంఘాలు మరియు రైతులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుల సంక్షేమ సంఘ భవన ప్రారంభం...



**చట్టం, కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో దక్కలి కుల సంక్షేమ సంఘ భవన ప్రారంభం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి సంఘ భవన ప్రారంభోత్సవ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభిజ్ఞత కోసం పాటుపడే ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. అంతే కాకుండా ప్రతి కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తూ అసంపూర్తిగా ఉన్న భవనాలను నిధుల మంజూరు ద్వారా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఎంబెరి నాగభూషణం, ఆడేపు మధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, పేట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు దక్కలి కుల సంఘ నాయకులు రాజమొగిళి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించిన జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇమ్రాన్




**చట్టం:శంకరపట్నం :** దేశంలో ఎన్ ఎస్ యు ఐ పాత్ర మరవలేనిదని ఎన్ ఎస్ యు ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి.ఇమ్రాన్ అన్నారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా తమ సంఘం పోరాడుతుందని అన్నారు. విద్యార్థుల కోసం అనునిత్యం పోరాడే సంఘం ఎన్ ఎస్ యు ఐ అని చెప్పారు. మన రాష్ట్రంలో ఎన్నో సంఘాలు ఉండగా ఎన్ ఎస్ యు ఐ మాత్రమే విద్యార్థుల పక్షాన పోరాడుతుందని, ఆయన తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, యూత్ అధ్యక్షుడు మహమ్మద్ షారుక్, పవన్, మహేష్, కాంగ్రెస్ పార్టీ కేశవపట్నం గ్రామ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ మహమ్మద్ అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్.ఓ లెవెల్ 2 ఫలితాల్లో శ్రీచైతన విజయ భేరి




**చట్టం, తూప్రాన్ :** ఐ. ఎన్.టి.ఎస్.ఓ. లెవెల్ 2 సంజ్ లో శ్రీ చైతన పాఠశాల విద్యార్థులు ఏ. ఫిహల్ దీక్షిత్, ల్యాప్టాప్ గెల్చుకున్నాడని ప్రిన్సిపాల్ రామకృష్ణా రావు తెలిపారు. అలాగే శ్రీతన్, 4వ బహుమతిని, జె. సంవితా రెడ్డి విజయ భేరి మోగించారు. ఈ ఫలితాల్లో మొదటి బహుమతిని ఏ నిందితాసౌన్సు టాబ్ గెల్చుకుంది, రెండవ బహుమతి కార్తిక్గా గౌడ్, అభిగు, 3వ బమమత అద్వై, జశ్వంత్,. 5వ బహుమతిని నెమిష, నరుష్, సుహాస్ రెడ్డిలు గెలుచుకున్నారు. ఈ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కాంపల్లి జోన్ ఏజీఎం రమణరావ్ రావ్, అర్. ఐ చక్రి, జోన్ కో ఆర్డినేటర్ రని గార్లు అభినందించారు. మొదటి బహుమతి గెల్చుకున్న ఏ. నిహార్, దీక్షిత్, నందితాసౌన్సు, తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారావ్, డీన్ అశోక్, సి.ఎస్. ఐ ఇంఛార్జి రాజేష్, కళావతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కల్తీలకు పాల్పడుతున్న స్వీట్ హౌస్ లపై మున్సిపల్ అధికారుల కొరడా

- **కల్తీలకు పాల్పడుతున్న స్వీట్ హౌస్ లకు భారీ జరిమానాలు**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డులో బాలాజీ తారాచంద్ స్వీట్ హౌస్ లో కల్తీలకు పాల్పడిన స్వీట్ హౌస్ హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై దాడులు చేసిన వికారాబాద్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హెల్త్ సూపర్వైజర్ ఏసుదాస్ కల్తీలకు పాల్పడిన వారిపై 11,000 జరిమానా విధించారు. కల్తీ నూనెలు ఆహార పదార్థాలు పిండి పదార్థాలు కలర్లు వినియోగించి తినుబండరాలు తయారు చేస్తున్న స్వీట్ హౌస్ లపై దాడులు నిర్వహించి భారీగా జరిమాణాలు విధించినట్లు వికారాబాద్ మున్సిపల్ ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హెల్త్ సూపర్వైజర్ ఏసుదాస్ తెలిపారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని స్వీట్ హౌజులు పలు హోటళ్లపై దాడులు నిర్వహించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ మిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ తేదీ 26.03.2025 ప్రకారం వికారాబాద్ పట్టణంలోని పలు హోటల్స్ బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వికారాబాద్ పట్టణంలోని బాలాజీ తారాచంద్ స్వీట్ హౌస్ కు 3000, శంకర్‌లాల్ స్వీట్ హౌస్ కు రూ.2500 గణేష్ స్వీట్ హౌస్ కు 500 చార్మినార్ టీ ప్యాలెస్ కు 500 శ్రీ బేకర్స్ కు 2500 శ్రీ బాలాజీ శ్రావణ్ కుమార్ కు 2000 కు జరిమానాలు విధించినట్లు తెలిపారు. మొత్తం రూ.11,000 జరిమానా విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని ప్రమాదకరమైన ఆహార పదార్థాల కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హోటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు. ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని అమ్మవద్దని తెలియజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఏసుదాసు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ జవాన్లు శంకర్, వినోద్ కుమార్ చెన్నయ్య, రాజు ఆశయ్య సిబ్బంది జనార్దన్ తదితరులు ఉన్నారు.

## బాసర త్రిపుల్ ఐటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంచలన నిర్ణయం.. మూకుమ్మడి రాజీనామా




**చట్టం బాసర :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాసరలోని త్రిపుల్ ఐటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీచింగ్ కాకుండా తాము అదనపు బాధ్యతలు చేయలేమంటూ రాజీనామాలను వీసీకి సమర్పించారు.తెలంగాణ ప్రభుత్వ జీవో 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ఆర్జీయూకేటీ బాసరలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదనపు బాధ్యతలను స్వీకరించలేమని తేల్చిచెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా టీచింగ్ తో పాటు పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, వారి సేవలకు గుర్తింపు లేకపోవడమే కాకుండా, క్రమబద్ధీకరణకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాము న్యాయమైన డిమాండ్లను సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ స్పందన శూన్యం. ఈ పరిస్థితుల్లో అదనపు బాధ్యతలు నిర్వహించడం అన్యాయం. అందుకే ఈ రాజీనామా ఒక్కటే మాకు మిగిలిన మార్గం. అని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి




**చట్టం పెద్దపల్లి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు లు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని అదనపు కలె క్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన తూకం యం త్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు ఉండేలా చూడాలన్నారు.వేయింగ్, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు. తాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కాంటాలను ఏర్పాటు చేయా లని, రవాణా చేసేటప్పుడు కూడా వేర్వేరు లారీలలో పంపాలన్నారు. సన్నరకం ధాన్యం కొనుగోలులో ఏమైన తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి, సెంటర్ ఇన్‌చార్జీలపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై చర్యలు..

- **నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..**
- **ఎస్పీ రాజేష్ చంద్ర..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి చలాన్లు వేస్తున్నా తీరు మార్చుకోవడం లేదని ఎస్పీ అన్నారు. జనవరి నుంచి మార్చి 31 వరకు జిల్లాలో వాహనాల తనిఖీలు చేపట్టి 1,19,606 చలాన్లు వేశామని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. అయినా వాహనదారులు నిబంధనలు పాటించడం లేదన్నారు. పదే పదే ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో మూడు నెలల్లో 105 రోడ్డు ప్రమాదాలు జర్గగా.. 58 మంది మరణించారని, 122 మంది గాయపడ్డారని వివరించారు. 3,026 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి : మెదక్ ఆర్డీవో రమాదేవి



**చట్టం మెదక్ ప్రతినిధి :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు. మెదక్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మెదక్ బుధవారం ఆర్డిఓ రమాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో ధరణి సమస్యలు పరిష్కరించాలి




**చట్టం మెదక్ ప్రతినిధి :** ధరణి సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో ధరణి సమస్యలపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్ కలెక్టరేట్ సూపర్డెంట్లు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి దరఖాస్తులు పెండింగులో ఉన్న దరఖాస్తులపై. వాటి పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కారం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గం భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముధోల్ మండలంలోని కుంటల కుబీర్ ముధోల్ బాసర మండలానికి చెక్కులను స్థానిక ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధ్యత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పులను అందజేశారు 27000 .దృపతి భాయి 25000హరిత 22500 భైంసా మండలంలోని మాగం గ్రామానికి చెందిన చంద్రే అమృత్ 18000 గంగా శేఖర్ 28500 సారిక 25500 పెండ్ పెల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి 18000 కామోల్ గ్రామానికి చెందిన దేవన్న 10500 బాసర మండలంలోని మల్కన్న 28500 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అజిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను రామారావు పటేల్ అందజేశారు.

## జొన్న రైతుకు అండగా త్వరలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చట్టం, భైంసా :** త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. నియోజకవర్గంలో 22వేల ఎకరాల్లో ఈసారి జొన్న పంటను రైతులు సాగు చేశారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మార్చి 19న కలిసి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. పరిమితిని 12 క్వింటాల నుంచి 20 క్వింటాళ్ల వరకు పెంచాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. రైతులు ప్రైవేట్ మార్కెట్ కు పోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్మి ధర పొందాలన్నారు. క్వింటాలుకు 3300 రూపాయల మద్దతు ధర పొందాలన్నారు..

## బి ఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేయండి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** 27న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం వేదికగా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సమాయత్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం గణేష్ పల్లి, పెద్దకోమటిపల్లి, పర్లపల్లి, పిడిసిల్ల గ్రామాలల్లో పర్యటించి కార్యకర్తలను ఏకం చేస్తూ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి సీనియర్ నాయకులు కొడారి రమేష్, నరహరి వెంకట్ రెడ్డి, విధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి చివరి సీఎం



**చట్టం,హైదరాబాద్:** అహ్మదాబాద్ లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో బీజేపీని ఉద్దేశించి విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఆ పార్టీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అడుగుపెట్టిందని.. ఇంకా రేవంత్ రెడ్డి అడుగుపెట్టనిచ్చేదేంటని ఆయన మండిపడ్డారు. బుధవారం రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. రేవంత్ రెడ్డి సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలోనూ బీజేపీ గెలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇన్ చార్జిగా వ్యవహరించిన చేవెళ్లలోనూ బీజేపీనే గెలిచింది. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి సెగ్మెంట్ లోనూ మా పార్టీనే గెలిచింది' అంటూ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డే చివరి సీఎం అంటూ ఆయన హాట్ కామెంట్స్ చేశారు.

**బీఆర్ఎస్ హయాంలోనే తప్పు జరిగింది..**

హెచ్ సీయూ భూములు తామే కాపాడినట్లు బీఆర్ఎస్ నేతలు సుద్దపూసలు మాట్లాడుతున్నారని.. అసలు తప్పు వాళ్లే చేశారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బుధవారం హెచ్ సీయూ భూముల విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ తో పాటు హెచ్ సీయూ వీసీ జగదీశ్వర్ రావు హాజరయ్యారు. హెచ్ సీయూ భూములకు సంబంధించిన లీగల్ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీతో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 534 ఎకరాలు తీసుకుంటూ అగ్రిమెంట్ చేసుకుందన్నారు. అందులో 397 ఎకరాలు మాత్రమే తిరిగి యూనివర్సిటీ పేరుమీదకు బదలాయించిందని.. మిగతా 137 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. అయితే, యూనివర్సిటీకి ఇవ్వాల్సిన 134 ఎకరాలను కేసీఆర్ టీఎన్జీవోలకు ఇచ్చారన్నారు. నిజంగా బీఆర్ఎస్ కు విద్యార్థులపై, యూనివర్సిటీపై ప్రేమ ఉంటే ఆరోజే ఆ 134 ఎకరాలను యూనివర్సిటీకి ఇవ్వాల్సిందన్నారు. అలా చేయకుండా ఆ తప్పును ఇతరుల మీదకు నెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ చేస్తోందని రఘునందన్ రావు మండిపడ్డారు. టీఎన్జీవోలకోసం భూమి ఇచ్చి ఇక్కడ రోడ్డు వేస్తే దానిపై యూనివర్సిటీ కోర్టుకు వెళ్తే కేసు ఓడిపోయారన్నారు. దీనిపై సుప్రీకోర్టులో కొట్లాడుతున్నారు.

**2,324 ఎకరాలకు ఫెన్సింగ్ వేయాలి..**

రేవంత్ రెడ్డి పాలన నిజంగా ఇందిరమ్మ రాజ్యమే అయితే, ఆయన నోటి వెంట వచ్చేవి సత్యాలే అయితే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీయూకు ఇచ్చిన 2,324 ఎకరాల భూమికి పెన్సింగ్ వేసి విద్యార్థులను కాపాడాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేశామని పైపైన నటించే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. హెచ్ సీయూకు 2,185 ఎకరాల భూమి మాత్రమే ఉందని.. మిగతా 400 ఎకరాలు కూడా హెచ్ సీయూకు చెందినదేనని, అయితే అది కోర్టు పరిధిలో ఉందని 2012లో నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాశారన్నారు.ఆ భూమి ప్రైవేట్ వ్యక్తులది కాదని కోర్టు తేల్చిందన్నారు. అలాంటప్పుడు ఆ భూమి హెచ్ సీయూకు చెందిన భూమి అవుతుందని రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. 2012లో కలెక్టర్ రాసినట్లుగా హెచ్ సీయూ భూములు ఏవో వాటిని యూనివర్సిటీకి ఇచ్చేస్తే ఈ పంచాయితే లేదన్నారు. ఈ భూముల వెనుక కేటీఆర్ చెబుతున్న స్కామ్ వివరాలు బయటపెడ్తే అప్పుడు మాట్లాడతానన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు దేశం దాటి పారిపోవడం లేదన్నారు. హెచ్ సీయూ విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఇక్కడ చర్చించిన విషయాలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వమే భూములు ఇచ్చింది..**

ఉమ్మడి ఏపీలో హెచ్‌సీయూ కి భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. పలు కారణాల వల్ల ఇందులో చాలా భూమి పోయిందని అన్నారు. ప్రభుత్వం కొంత భూమిని తిరిగి తీసుకోవడం, గచ్చిబౌలి స్టేడియంకు కొంత కేటాయించడం, ఎమ్మార్వో ఆఫీస్, నవోదయ స్కూల్, మున్సిపల్ ఆఫీస్ కు కేటాయించడం, కొంత భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం లాంటివి జరిగాయని తెలిపారు. ఇప్పటికీ ఎన్ని ఎకరాలు ఉన్నాయి? భూములు ఎవరెవరికి ఇచ్చారో సర్వే చేసే అవకాశం ఉందా అనే అంశాలపై చర్చ జరిపామని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. లీగల్ డాక్యుమెంట్స్ ను కూడా పరిశీలించామని చెప్పారు. పొలిటికల్ స్టేట్ మెంట్స్ ఇవ్వడానికి చర్చ జరపలేదని, అసలు భూమి ఎవరిది..? చెట్లు కొట్టొచ్చా..? అనే దానిపై వీసీ, రిజిస్ట్రార్ తో చర్చించేందుకు మీటింగ్ పెట్టుకున్నామని ఆయన వివరించారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణ బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కంతి మోహన్ రెడ్డి, పసునూరి శ్రీనివాస్ అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేట్ పల్లి పట్టణ బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపెల్లి కృష్ణమూర్తి, గుంటుక హన్మాండ్లు, బోగ దత్తాద్రి, బీసీ నాయకులు పిప్పెర శేఖర్, చిలువేరి రాందాస్, జోగ లక్ష్మణ్, గుంటుక ప్రసాద్, బొడ్డు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వరంగల్ లోని బహిరంగ సభను విజయవంతం చేయాలి...



**చట్టం భీంగల్ :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 27 నాడు వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గౌరవ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశానుసారం. భీంగల్ మండల కేంద్రంలో సన్నాక సమావేశం నిర్వహించారు. భీంగల్ మండలం మరియు పట్టణం నుండి 14 బస్సుల్లో 700 మంది పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించాలని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఆరోజు ఉదయం ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి కార్యకర్త బస్సుల్లోనే బహిరంగ సభకు తరలిరావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, పల్లికొండ నరసయ్య,మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పిటిసి చౌటుపల్లి రవి, మాజీ జడ్పి కోఆప్షన్ ఎంఏ మోయిజ్, సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, శర్మ నాయక్, తూకాజీ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మూత లింబాద్రి, మల్లెల ప్రసాద్, సతీష్ గౌడ్, లింగం నాయక్, ఎంఏ రజాక్, పర్సన్ నవీన్, తుమ్మ ముత్తెన్న మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పోషణ పక్వడ



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా నారాయణపేట మండలం గ్రామం, గోపులపూర్ లో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వడు నిర్వహించడం జరిగినది. సూపర్వైజర్ వసంత మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఉన్న గర్భిణీ స్త్రీలు నెల వారీగా వచ్చే పోషక పదార్థాలు తీసుకోవాలి. డెలివరీ అయిన వెంటనే ముర్రుపాలు పట్టాలి.6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. 7 నెలల నుండి 3 సంవత్సరాల వరకు అనుబంధ ఆహారం ఇవ్వాలని సూపర్వైజర్ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసరలో బుధవారంవడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు మోసపోయి అమ్మకుండా ప్రభుత్వానికి అమ్మి సద్వినియోగం చేసుకోవాలని బాసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మయిరమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి భైంసా ఆర్డీవో, కోమల్ రెడ్డి భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, బాసర మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణరావు బాసర మండల తహసిల్దార్ పవన్ చంద్ర, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ లతో పాటు రైతులు ఐకెపి సిబ్బంది కలసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## మెల్లకుంట తండాలో రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్ర




**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం బుధవారం మెల్లకుంట తండాలో జై బాపు, జై సంవిధాన్, జై భీమ్ నినాదానముతో పాదయాత్ర చేయడం జరిగింది. జ్యోతిరావ్ పూలే, సావిత్రి బాయి పూలే, గౌతమ బుద్ధుడు మరియు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ వారి ఆశయాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం సాతేల్లి గ్రామంలో నూతన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ప్రాధాన్యమని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం విక్రయించాలని, ప్రభుత్వం క్వింటాల్ కి A గ్రేడ్ ధాన్యానికి 2320 B గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్నాలకు 500 బోనస్ ఇస్తున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామిరెడ్డి, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సాతేల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (PHC) అవసరమైన సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పీహెచ్ సిలలో వసతులు, మరమ్మత్తులు, ఇతర సామాగ్రికి సంబంధించిన వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పి ఎచ్ సి లో పరిశుభ్రత ఉండాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలను సమీక్షించి, అవసరమైన మరమ్మతులు చేయాలని ఆయా శాఖాధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి సంభందిత సౌకర్యాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీరు, పెయింటింగ్, ఫ్యాన్లు, వర్షాకాలంలో రూఫ్ లీకేజీ, మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తదితర అవసరముగు సదుపాయాల వివరాలను లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. వైద్య చికిత్సల సమయంలో రోగులను అసౌకర్యానికి గురికాకుండా తక్షణం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పిహెచ్ సి ల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు విశ్రాంత ఉద్యోగులు ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, ఈఈ పీఆర్ శంకరయ్య, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, వైద్య శాఖల అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు ఎం.సి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భవ వేడుకలు



**చట్టం, బాసర :** ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భవ దినోత్సవాన్ని నిర్మల్ జిల్లా ఎన్ ఎస్ యు నాయకులు జంగం శశిధర్ బాసర మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జంగం శశిధర్ మరియు వారి బృందం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల సిబ్బందితో కలిసి పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జంగం శశిధర్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ 55వ ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది ఈ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువత సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు అలాగే విద్యారంగంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరినికి ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరుద్యోగ సమస్యలు ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం జంగం శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్డోళ్ల సాయి, ఎర్రం అఖిల్, సజ్జాద్, తోఫిక్ అర్సలాన్, మౌలా, అన్సార్, బాసర కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ ఆత్మ రామ్ బాసర ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది పెండ్లి పత్రిక కాదు..! బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక..!!





**చట్టం హైదరాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలోని ముఖరా (కే)గ్రామస్తులు ఏది సంచలనమే. పచ్చదనం పరిశుభ్రత, పన్నుల చెల్లింపు ఇలా అనేక విషయాల్లో ముందుంటూ ఆదర్శంగా నిలుస్తుంటారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వారు చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది. ఏప్రిల్ 27 న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, బట్టలు పంచుతూ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రికను మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్లీ తెలంగాణ బాగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు : హరీశ్‌రావు



**చట్టం, సంగారెడ్డి :** రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు విసుగు చెందుతున్నారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన సగం సగం ఆగమాగం. ఏది చూసినా సగం సగం అంతా ఆగమాగం. మూసీ మూసీ అన్నాడు మూడున్నర నెలలకే ఎల్లేలుకల పడ్డడు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు వెల్లకిలబడ్డాడు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కాంపౌండ్‌లో గిరాకి లేదు, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు ఆదాయం లేదు. కెసిఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ పెరుగుడే పెరుగుడు.. రేవంత్ రెడ్డి పాలనలో దిగుడే దిగుడు. ఏమన్నంటే ఆర్ఆర్ టాక్స్. మెట్రో రైల్ వద్దన్నాడు, ఫార్మాసిటీ వద్దన్నాడు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎటువంటి తెలంగాణను రేవంత్ రెడ్డి ఎట్లా చేస్తున్నాడు. పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే వచ్చేది. కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చాడు. దేశానికి నెంబర్ వన్‌గా తెలంగాణ తీర్చిదిద్దింది కేసీఆర్. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తెలంగాణ నుండి బియ్యాన్ని మాకు అమ్మండి అని అడిగేవారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను తీర్చిదిద్దారు కేసీఆర్. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించే విధంగా ఆ బాధ్యత నేను తీసుకుంటాను. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది. ఏప్రిల్ 27 వరంగల్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## హెచ్‌సీయూలో మరో జింక మృత్యువాత..



**చట్టం, హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మరో జింక మృత్యువాత పడింది. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో కుక్కల దాడిలో జింక మృతి చెందింది. 100 ఎకరాల్లో చెట్లని కొట్టివేయడం వల్ల ఆవాసం లేక బయటకు వచ్చిన జింకను కుక్కలు కరిచి చంపాయి. ఒకవైపు వరుసగా జింకలు చనిపోతుంటే మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటూ కాంగ్రెస్ సర్కార్ బుకాయిస్తున్న సంగతి తెలిసిందే. మూగజీవుల ప్రాణాలు తీస్తున్న రాక్షస ప్రభుత్వమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నెల 5వ తేదీన జింకపై కుక్కలు దాడి చేసి చంపిన సంగతి తెలిసిందే. ఒళ్లు గగుర్పొడిచేల ఆ జింకపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా కరిచాయి. దేహాన్ని రెండుగా చీల్చాయి. ఈ దాడిలో కూన అక్కడికక్కడే మరణించింది. ఈ విషాదం ఏప్రిల్ 5న హెచ్‌సీయూలో బయటపడింది. రెండుగా చీలి ఉన్న జింక దేహాన్ని చూసి హెచ్‌సీయూ విద్యార్థులు, పర్యావరణ, జంతు ప్రేమికుల హృదయం తల్లడిల్లింది. ఇంకా ఎన్ని మూగజీవాల ప్రాణాలు పోవాలని పర్యావరణ, జంతు ప్రేమికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

## హనుమాన్ పూజలో పాల్గొని.. స్వాములతో కలిసి భోజనం చేసిన కేటీఆర్



**చట్టం, రాజన్న సిరిసిల్ల :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఇవాళ సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షా స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన హనుమాన్ పూజలో కేటీఆర్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కేటీఆర్‌కు అర్చకులు వేదాశ్వీరచనాలు అందించారు.అనంతరం హనుమాన్ దీక్షా స్వాములను కేటీఆర్ ఆప్యాయంగా పలుకరించారు. స్వాములతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు. కేటీఆర్‌తో స్వాములు ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. కేటీఆర్ వెంట సిరిసిల్ల జిల్లా నాయకులు ఉన్నారు. మరికాసేపట్లో కేటీఆర్ గంభీరావుపేటలో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5 గంటలకు కోనరావుపేట మండలం మల్కపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM